సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 6 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

# రాజంపేట భూకబ్జాలపై విచారణ జరిపించండి

## -అవినీతి అధికారులపై చర్యలు తీసుకోండి -రెవెన్యూ మంత్రిని కోరిన చమర్తి సురేష్ రాజు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** వైసిపి హయాంలో రాజంపేట నియోజకవర్గంలో జరిగిన భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అలాగే భూకబ్జాలకు వెన్నుదన్నుగా నిలిచిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని చమర్తి సురేష్ రాజు కోరారు.బుధవారం రాజంపేట తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆదేశాల మేరకు సచివాలయంలోని మంత్రి ఛాంబర్ నందు అనగాని సత్యప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా రాజంపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు కలిశారు. ఈ సందర్భంగా మంత్రిదృష్టికి వైకాపా ప్రభుత్వానికి అడ్డు పెట్టుకుని వైకాపా నాయకులు చేసిన భూఅక్రమ దోపిడీలు,ఇటీవల కాలంలో రాజంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఏజెంట్లకు సంబంధించి జరిగిన భూ వివాదాలపై నిబంధనలకు విరుద్ధంగా వైకాపాకు కొమ్ము కాస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలని మంత్రిని కోరినట్లు చమర్తి సురేష్ రాజు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ విచారణ జరిపించి, సంబంధిత అధికారులపై చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.



# అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వం

-బోయినపల్లి లో సి.సి రోడ్లకు భూమి పూజ

-ప్రజా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తాం

-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** అభివృద్ధికి చిరునామాగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

మిగతా 2లో



# రాజంపేట పెద్దాసుపత్రికి అనా'రోగ్యం'




- రాజంపేటలో పట్టిపీడిస్తున్న పెత్తనాలు
- ఏళ్ల తరబడి సీటు వదలని వైద్యులు
- తమ ప్రైవేట్ క్లినిక్ లకే అధిక ప్రాధాన్యత
- ప్రజలకు అందని వైద్యం
- రిఫరెన్స్ లకే అధిక ప్రాధాన్యత
- వైద్యం కంటే రాజకీయాలకే ముఖ్యం

పేరుకు పార్లమెంట్ కేంద్రంలో ఉన్న పెద్ద ఆసుపత్రి. అయితే ఇక్కడ అందేవైద్యంను నమ్ముకొని రోగులు వెళ్లారంటే మిగతాది వాళ్ళ అదృష్టం మీదే ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే అక్కడ ఏ వైద్యుడు ఏ సమయంలో అందుబాటులో ఉంటారో ఆస్పత్రి వర్గాలకు కూడా తెలియదు పరిస్థితి. అత్యవసర వైద్యం కోసం వెళ్తే మాత్రం క్రింది స్థాయి వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేస్తూ వైద్యులకు సమాచారం ఇవ్వడం వారు వెంటనే కడప కో తిరుపతి కో రెఫర్ చేయడం ఇక్కడ ఆనవాయితీ. చూడడానికి అద్భుతంగా కనిపించే ఈ ఆస్పత్రి లోపలికివెళ్తే మాత్రం ఎక్కడా ఒక విధి విధానం కానీ, ఆస్పత్రిలో ఉండాల్సిన అనువైన పరిస్థితి కానీ కనిపించదు. ఇంతకీ అది ఎక్కడ అంటే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి.

2లో

# రైల్వే కోడూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

-ప్రతి మండలం అభివృద్ధి దిశగా

-గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

-సిమెంటు రోడ్డు నిర్మాణ భూమి పూజ చేసిన అరవ శ్రీధర్, ముక్కాసాయి వికాస్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని నియోజకవర్గం లో ప్రతి మండలాన్ని అభివృద్ధి దిశగా నడిపించడమే లక్ష్యం గా పని చేస్తున్నామని రైల్వే కోడూరు ఎంఎల్ఏ ,ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,టీడీపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి తెలియజేశారు.బుధవారం చిట్వేలు మండలం తిమ్మాయపాలెం పంచాయతీ గట్టుమీద్ద పల్లి గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పర్యటనలో పేదల ఇల్లు చూసి చలించి పోయారు. గ్రామ ప్రజలు ఇళ్ల పట్టాల సమస్యలను, నీటి సమస్యను, విద్యుత్ సంబంధించిన సమస్యను, రోడ్లు ఇతర భూ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత

మిగతా 2లో









# ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యం

## -ప్రజా దర్బార్లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన నివాసంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తూ తన ఇంటివద్దకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రజల నుండి వచ్చిన పలు వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను తక్షణమే సంబంధిత అధికారులకు సిఫారసు చేసి మరికొన్నింటిని ఫోన్ ద్వారా సత్వరమే పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాళ్ళనే రాష్ట్రం అభివృద్ధి చెందడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో కుల మతం తారతమ్యం లేకుండా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ఇచ్చినటువంటి హామీలను ఒకటొకటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారని, రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని వాటికి సంబంధించి ముఖ్యమంత్రి

మిగతా 2లో

## రైతాంగ వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ బడ్జెట్ ప్రతుల దగ్ధం



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** అఖిలభారత రైతు సంఘాల పిలుపుమేరకు ఈరోజు దేశవ్యాప్తంగా రైతు వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసే కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించబడినది. అందులో భాగంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నందు అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద 2025 కేంద్ర బడ్జెట్ కాపీలను దగ్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సంఘం రాయచోటి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మిత్రులు హరినాధనాయుడు మరియు బాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం గౌరవఅధ్యక్షులు పి.ఎల్ నరసింహులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం రైతుల కడుపు కొట్టి కార్పొరేట్లకు పరమాన్నం పెట్టిందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కార్పొరేట్ల అనుకూల బడ్జెట్ను ప్రవేశపెట్టి రైతులకు ఇచ్చే సబ్సిడీలు కూడా కోత విధించింది అన్నారు. ఈ బడ్జెట్ వల్ల రైతుల ఇన్పుట్ ధరలు పెరిగి రైతులు చేసే వ్యవసాయం మరింతభారంఅవుతుందన్నారు .తద్వారా దేశంలో రైతు కుటుంబాలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవడం పెరిగిపోతుందన్నారు. ప్రతినిత్యం నరేంద్ర మోదీ అభివృద్ధి బాగా చెందాలి అని ఊకదంపుడు ఉపన్యాసం చెప్పే ప్రధానమంత్రి ఈ బడ్జెట్లో మాత్రం రైతుల గొంతు కోసే విధానాల్ని ప్రతిపాదించడం చాలా అన్యాయం అన్నారు. నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటామని చెప్పి ఇంతవరకు తీసుకోకుండా రైతులను మోసం చేయడం, తన పరమావధిగా ప్రధానమంత్రి పదవిని నిర్వహించడం, తన అవకాశవాదాన్ని మరోసారి ఎత్తి చూపించడం జరుగుతున్నది అన్నారు. కావున దేశవ్యాప్తంగా రైతాంగం మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమాలలో పాల్గొనే సమయం ఆసన్నమైందన్నారు. రైతాంగం జరిపే పోరాటాల్లో ప్రజల యొక్క మద్దతును కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన క్రీడలు హెూరాహెూరీగా..
## విజయం సాధించేందుకు విద్యార్థులు తహ తహ



**రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజు పేట ఉద్యాన కళాశాలలో జరుగుతున్న 11వ క్రీడా పోటీల్లో రెండవ రోజు హెూరాహెూరీగా క్రీడలు జరుగుతున్నాయి. విజయాన్ని అందుకునేందుకు కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తహ తహ లాడుతున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన తొమ్మిది కళాశాలల నుంచి విచ్చేసిన క్రీడాకారులు ఖోఖో, పరుగు పందెం, కబడ్డీ, వాలీబాల్ త్రోబాల్ తదితర క్రీడలతోపాటు సాంస్కృతిక పోటీలలో తోటి విద్యార్థులతో హెూరాహెూరీగా క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడల్లో 1500 మీటర్ల పరుగు పందెంలో అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన బాలురు మొదటి స్థానంలో నిలవగా, బాలికలు రెండవ స్థానాన్ని దక్కించుకున్నారు. కాగా డిస్క్ త్రోబాల్ పోటీల్లో మొదటి రెండవ బహుమతులను కైవసం చేసుకుని అంతర్ క్రీడా పోటీలలో ఉద్యాన కళాశాల విద్యార్థులు క్రీడలలో అంతిమ విజయాన్ని సొంతం చేసుకుంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లా వెంకటరామన్న గూడెం ఉద్యాన యూనివర్సిటీ విద్యార్థులు కొన్ని పోటీలలో విజయం సాధించి ముందంజలో నిలిచారు. విద్యార్థులు క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచేందుకు తోటి క్రీడాకారులతో హెూరా హెూరీగా క్రీడలలో తలపడుతున్నారు. ఫిబ్రవరి 7వ తేదీ వరకు జరుగుతున్నాయని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల అసోసియేట్ డీనీపిటి శ్రీనివాస్ తెలియజేశారు. అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ రవిశంకర్, ప్రొఫెసర్లు ఓ ఎస్ ఏ సయ్యద్ సదరున్నీసా, డాక్టర్ గిరిధర్, శివప్రసాద్, సురేంద్ర నాథ్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ముకుంద లక్ష్మి, డాక్టర్ రూత్, శిరీషా దీప్తి, లలిత జయప్రద తో పాటు కిరణ్, లలిత ,జయప్రద తో పాటు తొమ్మిది కళాశాలలో చెందిన ఫిజికల్ డైరెక్టర్లు క్రీడాకారులు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**(మొదటి పేజీ తరువాయి)**వైసిపి ప్రభుత్వ పాలనలో ఎక్కడ ఏ గ్రామానికి కనీస అవసరాలైన రోడ్లు లేకపోవడం వల్ల ప్రజలు ఎంతో బాధపడ్డారని తెలుసుకొని ఈరోజు గ్రామ గ్రామానికి సిమెంటు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నామని,ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభించినట్లు వీటితో చిట్వేల్ మండలం రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న అరవ శ్రీధర్ కి మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి కి స్థానిక నాయకులు యువత మహిళలు గజమాలలతో సత్కరించి



శాలువాలు కప్పి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్నా న్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.బుధవారం రాజంపేట మండలం,బోయినపల్లె నందు సి.సి రోడ్ల నిర్మాణ పనులకు చమర్తి జగన్ మోహన్ రాజు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.గత వైకాపా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసి ప్రజలను అధోగతిపాలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరు వేణుగోపాల్,టిడిపి రాష్ట్ర



కార్యదర్శి ఇడిమడకల కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు గొట్టుముక్కల పెంచలరావు, పార్లమెంట్ బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి భోగా మురళి,గొట్టుముక్కల పెంచల నరసింహారావు, సుబ్బరాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,తెలుగు యువత అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,పట్టణ యువ నాయకుడు తేజాల ఆనంద్,శ్రీను,మునియా,బిట్ల వెంకటసుబ్బయ్య,సీనియర్ నాయకుల సుబ్బరాజు,తులసి నాగేంద్ర,నందన్ పెంచలయ్య,గౌడ కోదండ,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం ప్రాంతంలోని బిసి, ఇబిసి, కమ్మ, రెడ్డి , ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కార్పొరేషన్ లో సంబంధించిన లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల పథకాల ద్వారా సబ్సిడీ మంజూరు చేయుటకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు రాజంపేట మున్సిపల్ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునేవారు రాజంపేట పట్టణ వారై ఉండాలని, వారికి సంవత్సరా ఆదాయం 1,03,000 లేదా అంతకంటే తక్కువ ఉండాలి అన్నారు. 21 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయసులై ఉండాలని, తెల్ల



రేషన్ కార్డు , కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఒక కుటుంబం యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ధి పొందాలన్నారు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలు, పరిశ్రమలో, చిన్న తరహా వ్యాపారము, సేవలు, రవాణా విభాగం వంటి సెక్టార్లకు సంబంధించిన యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేయబడుతుందన్నారు. అర్హులు ఏడవ తేదీలోగా వార్డు సచివాలయంలోనూ , మీ సేవ కేంద్రాల్లోనూ, మరియు ఆన్లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యం

**(మొదటి పేజీ తరువాయి)**సానుకూలంగా స్పందించి తొందర్లోనే నిలిచిపోయిన అభివృద్ధి పనులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందులలో తన నివాసం వద్దకు వచ్చిన ప్రజా ఫిర్యాదులు స్వీకరించి సత్వరమే వారి సమస్యల పరిష్కారం మార్గం చూపడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజంపేట పెద్దాసుపత్రికి అనారోగ్యం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు అద్భుతమైన భవనాలు, మంచి పరికరాలు ఉన్నా ప్రజలకు సరైన వైద్యం అందించలేని స్థితిలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. ఈ ఆస్పత్రిలో అందే వైద్యం, వైద్యాధికారుల తీరుపై అనేక విమర్శలు ఉన్న ఉన్నతాధికారులు మాత్రం చర్యలు తీసుకునేందుకు ఏ మాత్రం సుముఖత చూపడం లేదు. దీనికి ప్రధాన కారణం ఈ ఆస్పత్రిలో పనిచేసే వైద్యాధికారులు కొంతమంది చాలా సంవత్సరాలుగా ఇక్కడే తిష్ట వేసుకొని ఉండడం, వారికి అనుకూలంగా స్థానిక నాయకులు అండదండలు అందిస్తుండడం, ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకొని వారికి అనుగుణంగా ఎక్కడ ఎవరు వచ్చినా ఆస్పత్రిలో పెత్తనం చేసేలా ఒక పక్కా ప్రణాళికతో ముందుకు వెళు తుండడంతో రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో అధికారులు సమయపాలన పాటించక పోయినా, రోగులకు సరైన వైద్యం అందించేందుకు హాజరు కాకపోయినా, వైద్యులకు అందుబాటులో లేకపోయినా, ఆసుపత్రికి వచ్చే రోగులపై దురుసుగా ప్రవర్తించినా ఎవ్వరు పట్టించుకోవడం లేదు. ఇక్కడ కొంతమంది వైద్యాధికారులకు వైద్యం చేయడం కంటే వైద్యం ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడమే చాలా ఇష్టమనే విమర్శలు ఉన్నాయి. మరి ప్రతి అధికారికి బదిలీలు ఉన్నట్లు మరి ఈ ఆసుపత్రిలో పనిచేసే వారికి వీళ్ళ తరబడి ఇక్కడే ఉన్నా ఎందుకు బదిలీలు లేవని పలువురు ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా ఉన్న వారు ఇక్కడ పనిచేస్తుండడంతో కేవలం రోగులు వచ్చినప్పుడు తప్ప మిగిలిన సమయంలో ఆస్పత్రిలో అందుబాటులో ఉండడం లేదు. మరి భారీగా ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న వైద్యులు వారి సమయపాలన పాటిస్తూ, ఆసుపత్రిలో అందుబాటులో ఉంటే అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడవచ్చు కానీ, అత్యవసరం అయితే మాత్రమే వచ్చేలా వ్యవహరిస్తుంటే ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయడం తప్ప వీరు చేసేది ఏమీ ఉండదు. మొత్తానికి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి దీర్ఘకాలిక రోగం మాత్రం అలాగే ఉంది. మరి ఈ రోగానికి ఉన్నతాధికారులు నూతన వైద్యాధికారులను నియమించి నయం చేస్తారో లేక లోపాయి కారి ఒప్పందాలతో పెద్ద ఆస్పత్రిని పూర్తిగా భ్రష్టు పట్టేలా వ్యవహరిస్తారో వేచి చూడాలి.

### ప్రైవేట్ క్లినిక్ కే అధిక ప్రాధాన్యత

రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కొందరు వైద్యాధికారులకు ప్రైవేటు క్లినిక్ లు ఉన్నాయి. అయితే ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్న వారి మనసు మాత్రం ఎప్పుడూ వారి క్లినిక్ ల వైపే లాగుతూ ఉంటుందని, అందుకే ప్రభుత్వ ఆసుపత్రిలో తక్కువ ప్రైవేటు ఆసుపత్రిలో ఎక్కువగా కొందరు వైద్యాధికారులు కనిపిస్తుంటారని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ప్రయత్నిస్తే మాత్రం వారికి ఎక్కడ లేని కోపం వస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పైన కూడా దురుసుగా ప్రవర్తిస్తుంటారని, ఆర్థిక, అంగ, రాజకీయ బలంతో రాజంపేట నుండి కదలకుండా కొందరు వైద్యాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో పెతనం చేస్తూ ప్రైవేట్ క్లినిక్ లను దినదిన అభివృద్ధి చెందేలా బాగానే కృషి చేస్తున్నారని, జీతాలు తీసుకునే సొమ్ము ప్రజలదైనా ప్రజలకు మాత్రం అందుబాటులో లేకుండా తమ సొంత క్లినిక్ లో బిజీగా గడుపుతున్న వైద్యాధికారులను ఇప్పటికైనా అధికారులు గుర్తించి రాజంపేట నుండి వారిని బదిలీ చేస్తే రాజంపేట ప్రభుత్వాసుపత్రికి పట్టిన రోగం వదులుతుందని, లేదంటే ఎన్ని భవనాలు కట్టిన, ఎంతమంది సిబ్బంది ఉన్న సామాన్య ప్రజలకు వైద్యం అందే పరిస్థితి కనిపించడం లేదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## నేడు మండల సాధారణ సర్వ సభ్య సమావేశం : ఎంపిడిఓ తాజ్ మస్రూర్ వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నేడు అనగా (గురువారం) ఉదయం 11.00 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశం భవనం నందు మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశము నిర్వహించబడునని ఈ సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరు కావలసినదిగా,మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులకు తెలిపిన సమాచారం మేరకు,మదనపల్లి మండల పరిషత్, సాధారణ సర్వ సభ్య సమావేశమును మదనపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎర్రబల్లి రెడ్డెమ్మ అధ్యక్షతన గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనము నందు నిర్వహించుబడును న్నారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యుడిని,స్థానిక ఎమ్మెల్యేను, ఎమ్మెల్సీని,ఎంపీపీని,మండల పరిషత్ ఉపాధ్యక్షులను,ఎంపీటీసీ మరియు కో- ఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచులు మరియు మండల స్థాయి అధికారులందరూ తమ శాఖకు సంబంధించిన పూర్తి వివరములతో, సదరు సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరామని తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మదనపల్లె మరియు లైన్స్ క్లబ్ ఆద్వర్యంలో రక్త దాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా మాట్లాడుతూ రక్తదానము చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత మరియు అవసంమన్నారు. రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానం. ఇదొక నిస్వార్థమైన చర్య, సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా అన్నారు. రక్తదానం చేయడంలోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలి. అందువల్ల రక్తదానం చేసేందుకు అర్హులైన వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుంది. గణాంకాల ప్రకారం మన దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం అవుతుంది. కానీ అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తున్నారు. ఇందుకు కారణాలు చాలా ఉండొచ్చు, అయితే కొందరు తాము రక్తదానం చేస్తే తమ ఆరోగ్యానికి ఏదైనా హాని ఉండొచ్చనే భయంతో వెనకడుగు వేస్తున్నారు. వాస్తవానికి రక్తదానం చేయడం వలన వారు వేరొకరికి ప్రాణం పోయడంలో సహాపడటమే కాకుండా రక్తదాతకు కూడా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. విద్యార్థులుఎంతోఆసక్తితో ఈ కార్యక్రమంలో సుమారు 108 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ రెడ్డి ఏ.డి,సి.ఎస్,లయన్స్ క్లబ్‌జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, మహేష్ లయన్స్ జి.ఈ.టి మెంబెర్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పనా,డాక్టర్ చెన్నయ్య,ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

– జిల్లా రవాణా అధికారి ప్రసాద్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రహదారి భద్రతా నియమాలు...సురక్షిత ప్రయాణానికి సోపానాలని జిల్లా రవాణా అధికారి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు రవాణా శాఖ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా రవాణా అధికారితోపాటు మదనపల్లి ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావు,ఎంవిఐలు శివలింగయ్య,దినేష్ చంద్ర,శ్రీహరి, జనజాగృతి సమాజ సేవాసమితి వ్యవస్థాపకులు బాలజ్యోతి,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిటిఓ ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు, రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్,నాలుగు చక్ర వాహన దారులకు సీట్ బెల్ట్ శ్రీరామ రక్ష అన్నారు. జనవరి 15న ప్రారంభమైన ఫిబ్రవరి 15న ముగుయన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు రహదారి భద్రత నియమాలపై వివిధ రకాలుగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు రహదారి భద్రత నియమాలపై మీ కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అతివేగం అనర్ధదాయకం,మితవేగం ఆనందదాయకమని వెల్లడించారు. పలు డిగ్రీ కళాశాల విద్యార్థులచే స్థానిక మహిళా డిగ్రీ కళాశాల నుండి ర్యాలీగా వెళ్లి బెంగళూరు బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నరేంద్ర వర్మని కలిసిన కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన పలు అంశాలపై బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో చర్చించిన ముక్కా రూపానంద రెడ్డి. మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం కృష్ణ, గుంటూరు జిల్లాల బాపట్ల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పరిశీలకులుగా నియమింపబడ్డ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మని స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ గురించి చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై వివిధ మండలాల నాయకులతో మరియు బూత్ ఇన్చార్జిలతో సమావేశాలు నిర్వహించి ఎమ్మెల్సీ ఎన్నికల గురించి చర్చించినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీకి హాజరుకాని గ్రామస్తులు

ఏపీవో నాగరాజు



**కెవిపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం సొరకాయల పేట గ్రామానికి రైతులతో సంప్రదించడానికి సామాజిక తనిఖీ నిమిత్తం వారిని అవగాహన కల్పించుటకు బుధవారం వెళ్ళామని అయితే అక్కడి రైతులు ఎలాంటి శ్రద్ధ చూపక హాజరు కాలేదని ఏపీఓ నాగరాజు తెలిపారు. ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా రైతులకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం100 రోజులు పని కల్పిస్తూ నిధులను కూడా మంజూరు చేస్తున్నదని ప్రత్యేకించి రైతులు తమ పొలాలలో మామిడి మొక్కలను నాటుకొనుటకు, అదునైనసమయము ఈ విషయాలన్నీ గ్రామస్తులకు అవగాహన కల్పించుటకు అధికారులువస్తేరైతులునిర్లక్ష్యంచేశారనినాగరాజాతెలిపారు. ఈ కార్యక్రమానికి జెఈవెంకటరమణ, సర్పంచ్ సుజాత, కార్యదర్శి రాధా సిఆర్పిలు పాల్గొన్నారు.

# ఉద్యాన క్రీడలు హోరాహోరీగా..

విజయం సాధించేందుకు విద్యార్థులు తహ తహ



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో జరుగుతున్న 11వ క్రీడా పోటీల్లో రెండవ రోజు హోరాహోరీగా క్రీడలు జరుగుతున్నాయి. విజయాన్ని అందుకునేందుకు కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తహ తహలాడుతున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన తొమ్మిది కళాశాలల నుంచి విచ్చేసిన క్రీడాకారులు ఖో ఖొ, పరుగు పందెం, కబడ్డీ, వాలీబాల్ త్రోబాల్ తదితర క్రీడలతోపాటు సాంస్కృతిక పోటీలలో తోటి విద్యార్థులతో హోరాహోరీగా క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడల్లో 1500 మీటర్ల పరుగు పందెంలో అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన బాలురు మొదటి స్థానంలో నిలవగా, బాలికలు రెండవ స్థానాన్ని దక్కించుకున్నారు. కాగా డిస్క్ త్రోబాల్ పోటీల్లో మొదటి రెండవ బహుమతులను కైవసం చేసుకుని అంతర్ క్రీడా పోటీలలో ఉద్యాన కళాశాల విద్యార్థులు క్రీడలలో అంతిమ విజయాన్ని సొంతం చేసుకుంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లా వెంకటరామన్న గూడెం ఉద్యాన యూనివర్సిటీ విద్యార్థులు కొన్ని పోటీలలో విజయం సాధించి ముందంజలో నిలిచారు. వీరితోపాటు పలు ఉద్యాన కళాశాలలకు చెందిన విద్యార్థులు క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచేం దుకు తోటి క్రీడాకారులతో హోరాహోరీగా క్రీడలలో తలపడుతున్నారు. ఈ క్రీడలో ఫిబ్రవరి 7వ తేదీ వరకు జరుగుతున్నాయని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్‌పిటి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ రవిశంకర్, ప్రొఫెసర్లు ఓ ఎస్ ఏ సయ్యద్ సదరున్నీసా, డాక్టర్ గిరిధర్, శివప్రసాద్, సురేంద్ర నాథ్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ముకుంద లక్ష్మి, డాక్టర్ రూత్, శిరీషా దీప్తి, లలిత జయప్రద తో పాటు కిరణ్, లలిత ,జయప్రద తో పాటు తొమ్మిది కళాశాలలో చెందిన ఫిజికల్ డైరెక్టర్లు క్రీడాకారులు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వనరుల కేంద్రం అశోక్ రెడ్డి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వనరుల కేంద్రం నుండి అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు రైతుల రిజిస్ట్రేషన్ మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘంల గురించి ప్రకృతి వ్యవసాయం గురించి మాట్లాడటం జరిగింది. మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ లేబాకువారిపల్లి , ఈడిగపల్లి,అరుంధతి వాడలో ఉన్న రైతు కూలీలకు వారి స్వయం ఉపాధి గురించి స్కీమ్స్ గురించి వారు వివరించడం జరిగింది. రైతు ఉత్పత్తి దారుల సంఘంలో చేరాలంటే సభ్యత రుషము చెల్లించి వారు సంఘంలో చేర్చుకోవడం జరుగుతుంది. ఈ సంఘం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివేక్ వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయమండలఇన్చార్జి మాట్లాడుతూ మీ ఇంటి పరిసర ప్రాంతంలో కిచెన్ గార్డెన్ వేసుకోవడం వలన కలిగే లాభాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.మస్తాన్ రైతు సేవా కేంద్ర సిబ్బంది రెడ్డి ప్రవీణ్, దిలీప్ కుమార్, ఉదయభాను డ్రిప్ సిబ్బంది శివారెడ్డి పాల్గొనడం జరిగింది.

# చిన్నారుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం ప్రకాశ్ నగర్ కాలనీ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు ఈరోజు ఈసిసి ఈ డే నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మలదేవి మాట్లాడుతూ పిల్లల ఎత్తులు,బరువులు ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో తీసుకోవాలని,అలాగే పిల్లల ఆహార విషయంలో శ్రద్ధ తీసు కోవాలి అని,పిల్లల పెరుగుదల పరివేక్షణ గురించి తల్లులకు, పిల్లలకు, గ్రామస్థులకుతెలియచేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రోజా, ఉపాధ్యాయులు శివలక్ష్మి,భవిత టీచర్లు విజయ,సునీత హెల్పర్స్ మెడలమ్మ,అంజనమ్మ,రాజేశ్వరి ,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# రచయితల మహాసభలకు గంగనపల్లి వెంకటరమణ



**నందలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 8, 9 తేదీలలో కడపలో జరిగే వైయస్సార్ జిల్లా రచయితల మహాసభలకు మండలంలోని నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు పండితులు, కవి గంగనపల్లి వెంకటరమణహాజరవుతున్నారు. ఈ మేరకు మహాసభల అధ్యక్షులు డాక్టర్ మూల మల్లికార్జున్ రెడ్డి నుంచి తనకు ఆహ్వానం అందిందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు పండితులుగా, తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శిగా, కవిగా, రచయితగా భాషాభివృద్ధికి కృషి చేస్తున్న గంగనపల్లి వెంకటరమణ మహాసభలలో “మన రాయలసీమచరిత” అనే అంశంపై రచించిన పద్య కవితలను వినిపించనున్నారు. మహాసభలలో ఆదివారం జరిగే అష్టావధాన కార్యక్రమంలో “అప్రస్తుత ప్రశంస” అనే అంశానికి పృచ్ఛకునిగా వ్యవహరించనున్నారు. “వెయ్యేళ్లతెలుగుసాహిత్యం – రాయలసీమ భాగస్వామ్యం” అనే పేరుతో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం 2వ సాహిత్య, సాంస్కృతిక మహాసభలను శని, ఆదివారాలలో కడప నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ.) హాలులో నిర్వహిస్తోంది.

# అన్నమాచార్య యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

– విషయం బయటకు పోక్క కుండా గోప్యత



**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె అన్నమాచార్య యూనివర్సిటీ బాలికల హాస్టల్ గదిలోఅనంతపురం జిల్లా సీ.చిక్కే పల్లి పెద్ద కొవ్వూరు పల్లెకి చెందిన సిఎస్ ఈ నాలుగో సంవత్సరం చదువుతున్న అఖిలా (23)అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె అన్నమాచార్య యూనివర్సిటీ బాలికల హాస్టల్ గదిలో బుధవారం విద్యార్థిని ఉరి వేసుకొని బలవన్మరణం చెందింది. విద్యార్థిని హాస్టల్ గదిలో మధ్యాహ్నం మరణించగా సాయంత్రం వరకు బయటకు తెలియకుండా యూనివర్సిటీ సిబ్బంది గోప్యంగా ఉంచారు. మృతి చెందిన విద్యార్థిని అనంతపురం జిల్లా సీ.చిక్కే పల్లి పెద్ద కొవ్వూరు పల్లెకి చెందిన సిఎస్ ఈ నాలుగో సంవత్సరం చదువుతున్నఅఖిలా (23) గా కాగా,మృతికి సంబంధించి వివరాలుతెలియరావాల్సిఉంది.మృతదేహాన్ని పంచనామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజంపేట రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు



# వైద్య పథకాలపై కేంద్ర కమిటీ తనిఖీ

**కలికిరి మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెంట్రల్ టీం డాక్టర్ పర్వీన్ సుల్తాన్ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ పథకం కింద అమలవుతున్న ఎన్సీడీ , తల్లి మరియు బిడ్డ సంరక్షణ, కుటుంబ పథకం తదితర పథకాల అమలు తీరును పరీక్షించడానికి కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేయడం జరిగింది. డాక్టర్ పర్వీన్ సుల్తాన్ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ యూనిట్ ను మానిటర్ చేసి బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. ఫిజియోథెరపీ యూనిట్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్ ఆస్పత్రి లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు గురించి వివరించారు. ఈ పరిశీలనలో మేడం తో పాటు డిపిఓ, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సిమ్రాన్ మురళి ఫిజియోథెరపిస్ట్, ఇన్ ఛార్జ్ హెడ్ సిస్టర్ వనజ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కన్నీటి పర్యంతమైన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

– నా ఆప్తుడు సుధాకర్ రాజు మృతి పార్టీకి నాకు తీరని లోటు



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు: నిన్నటి రోజున ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన వైఎస్ఆర్సిపి కోడూరు మండల కన్వీనర్ గుంటిమడుగు సుధాకర్ రాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకొని బోరున విలపించి కన్నీటి పర్యంతమై అనంతరం దగ్గర ఉండి పాడే మోసి కననం చేసేంతవరకు అక్కడే ఉండి ఆయనకు ఘననివాళ్లు అర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిమాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమరనాధ్ రెడ్డి,ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, ముప్పాళ్ళ హేమన వర్మ, విజయకుమార్ రెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# పీలేరు ప్రభుత్వ వైద్యశాల రాష్ట్రస్థాయిలో 5వ స్థానంలో ఉంది

– డాక్టర్ చంద్రశేఖర్



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు లోని వంద పడకల ప్రభుత్వ వైద్యశాల రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో ఉందని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ బుధవారం వైద్యశాల ఆవరణంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 500 మంది రోగులు వచ్చి చికిత్స చేయించుకుని పోతున్నారని వీరే కాక ఇన్ పేషెంట్లకు కూడా ప్రతి దినం రెండుసార్లు పరీక్షలు జరుపుతున్నామని ప్రసూతి నొప్పులతో వచ్చిన మహిళలకు వీలైనంతవరకు మామూలు ప్రసవాలు జరుపుటకు ప్రయత్నిస్తున్నామని అలాకానిపక్షంలో ఆపరేషన్లు చేయాల్సి ఉంటుందని తల్లి బిడ్డను సురక్షితంగా వారి ఇండ్లకు చేర్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వైద్యశాలలోని వైద్యులు సిబ్బంది ఉదయం 9 గంటల నుండి రెండున్నర వరకు మధ్యాహ్నం 12:30 వరకు రోగులకు అందుబాటులో ఉంటామని, రెండు నుంచి నాలుగు గంటల వరకు రౌండ్స్ కి వెళ్తామని ఆయన తెలిపారు. ఇక్కడ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోఉన్నాయనిగతసంవత్సరం గుండెకు సంబంధించిన24 కేసులను విజయ వంతం చేశామని. సొంత పనిమీద వైద్యులు సెలవు పెట్టి వెళితే ఆ వైద్యానికి వచ్చే రోగులకు కొంచెం ఇబ్బంది కలుగుతుందని ప్రధానంగా ఈ వైద్యశాలకు చుట్టూ ప్రహరీ గోడ లేదని రోగులకు రోగులకు వైద్య సేవలు చేయుటకు మా పరిధి దాటితే తిరుపతికి మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేస్తున్నామని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఎంవో డాక్టర్ సరస్వతి, డాక్టర్ నాగవేణి, హెడ్నర్స్ షరీఫ్ జాన్, ఏవో భాస్కర్ పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులు చెల్లించడం మరింత సులభం




**రాజంపేట, మేజర్‌న్యూస్ :** విద్యుత్ బిల్లులు చెల్లించడం మరింత సులభతరం అవుతుందని విద్యుత్ శాఖ ఎస్ సి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం రాజంపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం నందు విద్యుత్ శాఖ అన్నమయ్య జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఆర్ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ బిల్లు చెల్లించుటకు సులభ మార్గమైన యూపీఐ పేమెంట్ అనగా విద్యుత్ బిల్లులో క్యూఆర్ కోడ్ ఈ నెల బిల్లు లో వస్తుందనీ ,ఆ క్యూఆర్ కొడ్ ను మీ ఫోన్ పే, గూగుల్ పే మొదలగు ట్రాన్సాక్షన్ ద్వారా స్కాన్ చేయగా విద్యుత్ బిల్లును సులభంగా చెల్లించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట విద్యుత్ శాఖ ఈ ఈ ఎన్. రాజశేఖర్ రెడ్డి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం




**నందలూరు, మేజర్‌న్యూస్ :** నేల, నీరు, గాలి మనకు ప్రకృతి ప్రసాదించిన వరాలని వీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మీసరగండ నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా మండలంలోని నాగిరెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్జీసి ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది.ఈ సందర్భంగానేషనల్ గ్రీన్ క్రాప్స్ రాజంపేట రీజియన్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీ ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం జరుపుకుంటున్నామనిఅన్నారు. చిత్తడి నేలలు సముద్రానికి నేలకు మధ్యలో వారధులుగా ఉండి అటు సముద్ర నీటిని శుద్ధిచేయుచు ఇటు పరివాహక ప్రాంతాలను వరదల నుండి కాపాడుటలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అయితే ప్రస్తుతం కాలుష్యం కారణంగా కొందరు అవగాహనా రాహిత్యంతో చిత్తడి నేలలను ధ్వంసం చేయడం ద్వారా విలువైన మ్యాంగ్రూవు మొక్కలు, అరుదైన చేప జాతులు అంతరించి పోతున్నాయన్నారు. దీనివల్ల భవిష్యత్ తరాలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కావున ప్రతి ఒక్కరు పర్యావరణం పట్ల స్పృహను కలిగి ఉండి సహజ వనరులు కాపాడుకోవాలని పేర్కొన్నారు.అనంతరంపాఠశాలఎన్జీసీ కో ఆర్డినేటర్ శిల్పిఆనందాచారి ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖనం, వ్యాసరచన మరియు వకృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులచే గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ,గౌరి, తులసీ స్వర్ణలత, బోగా వెంకటసుబ్బయ్య, మస్తాన్ జ్యోతి ప్రియ , గీత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# సదరం సర్టిఫికేట్‌లు రివెరిఫికేషన్ చేయించుకోవాలి

సూపరింటెండెంట్ డాక్టర్ రాజు

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లారాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నుండి వికలత్వ సదరం సర్టిఫికెట్ లు రివెరిఫికేషన్ జరుగుతుందని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్పివినాగేశ్వరరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోసదరంసర్టిఫికెట్‌లు పొందిన ప్రతి ఒక్కరూ సర్టిఫికెట్‌లో పరిశీలన చేయించుకోవాలని కోరారు.వారంలో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాల న్నారు.కడప నుండి ఆర్తో విభాగం సదరం సర్టిఫికెట్ పరిశీలన అధికారిగా డాక్టర్ మహిదర్ రెడ్డి పరిశీలించడంజరుగుతుందనిరోజుకుయాభై సర్టిఫికెట్ లు పరిశిలిస్తారని తెలిపారు. కావునఅర్హులైనప్రతిఒక్కరూఈక్యాంప్‌నుసద్వినియోగం చేసుకోవాలనిలేనిపక్షంలోసర్టిఫికెట్‌లు రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.



# జాతీయ జంబోరి వేడుకలలో ప్రతిభ చూపిన జిల్లా స్కాట్ విద్యార్థులు

– అభినందించిన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** తమిళనాడులోని తిరుచురాపల్లిలో జనవరి 28వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ జంబోరి వేడుకలలో పాల్గొని ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్ విద్యార్థులను బుధవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. జంబోరి వేడుకలలో ప్రతిభ చూపి ఎస్పీ ద్వారా అభినందనలు పొందిన వారిలో సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తరుణ్ కుమార్ గౌడ్, వీర వెంకట ప్రణీత్, నాగచైతన్య రెడ్డి, వెంకటేశ్వర, శ్రీనివాసులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన విద్యార్థులు జాతీయ జంబోరి వేడుకలలో పాల్గొని ప్రతిభ చూపి జిల్లాకు పేరు తేవడం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు 4 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతీయ జంబోరి అనేది విద్యార్థులకు ఒక పండుగ లాంటిదన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలనుండేకాకుండాఇతరదేశాల నుండి దాదాపు 25వేలమందిహాజరయినఈ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, ఫుడ్ ఎగ్జిబిషన్, మార్చ్ ఫాస్ట్, యోగ, క్యాంప్ ఫైర్ తదితర విభాగాల్లో మన విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారన్నారు. అనంతరం జిల్లా డిఆర్ఓ మధు సూదన్ రావు, డీఈవో సుబ్రహ్మణ్యం,డివైఈవోశివ ప్రకాష్‌రెడ్డి విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ నితిన్ రెడ్డి,నోబెల్ టీచర్స్ అసోసియేషన్‌రాష్ట్ర నాయకులు కొండూరు శ్రీనివాసరాజు, డిసిఈబి సెక్రటరీ నాగ మునిరెడ్డి, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒకవైపు రోడ్డు భద్రతా వారోత్సవాలు - మరోవైపు నిబంధనలకు వ్యతిరేకంగా డ్రైవింగ్ చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు






వేముల మేజర్‌న్యూస్: వేముల మండలంలోని కడప పులివెందుల ప్రధాన రహదారి లో బుధవారం ఉదయం బెస్తవారిపల్లె సమీపంలో డ్రైవర్ బస్సును నిబంధనలకు వ్యతిరేకంగా కుడి ఎడమైతే రీతిలో డ్రైవర్లు నడపడంతో ప్రయాణికులు అటు వైపు నుంచి వచ్చే వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పులివెందుల సెక్టార్ పరిధిలో ఒకవైపు 36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు జరుగుతున్నాయి. ఇవేవీ పట్టించుకోకుండా ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్,బస్ నంబర్ ఎపి39 యుజి 1193 కలిగిన బస్ నిబంధనలకు వ్యతిరేకంగా బస్సును డ్రైవర్ నడవటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ దృశ్యం పులివెందుల- కడప ప్రధాన రహదారిలో బెస్తవారిపల్లె సమీపంలో బుధవారం కనిపించింది. ప్రతి ఏటా ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం పరిపాటి. ఈ క్రమంలో పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు జరుగుతున్నాయి. డ్రైవింగ్‌పై అవగాహన కలిగించడం, నిబంధనల గురించి వివరించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ క్రమంలోనే ఆర్టీసీ డ్రైవర్లు, వివిధ ప్రాంతాల విద్యార్థులకు ఈ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా అధికారులు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తూ రోడ్డు నిబంధనలపై క్షుణ్ణంగా విశదీకరిస్తున్నారు. మరి ఆ ఆర్టీసీ డ్రైవర్ ఎవరు చూస్తారులే.. ఏమనుకుంటారులే అన్న నిర్లక్ష్య ధోరణిలో వెళ్లాల్సిన మార్గాన్ని తప్పించి అవతలి వైపు వెళ్లడం సర్వత్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇలాగైతే ప్రమాదాలు జరగవా అనేవారు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా ప్రతి డ్రైవరు ఇలా అడ్డదిడ్డంగా డ్రైవింగ్ చేయకుండా నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఆశిద్దాం.

# స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి




కడప, మేజర్‌న్యూస్: వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పిజిఆర్ఎస్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాల వారికి అందిస్తున్న స్వయం ఉపాధి రుణ సహాయ సంక్షేమ పథకాల అమలు పై కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆయా కార్పొరేషన్ల జిల్లా అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ కార్పొరేషన్,బీసీ జనరిక్ మెడికల్ షాపులు,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈ డబ్ల్యూ ఎస్) కార్పొరేషన్, ఈ డబ్ల్యూ ఎస్ జనరేకల్ జనరిక్ మెడికల్ షాపులు, కాపు చంద్రన్న స్వయం ఉపాధి, ఎస్సీ కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులైన వారిని గుర్తించాలని ఎంపీడీవోలు కమిషనర్లకు సూచించారు. ఏపీ ఓబి ఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా ప్రకటిస్తామన్నారు. గ్రామాల్లో మండలాల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు పథకాలకు అర్హులని అన్నారు. ఆయా శాఖల కార్పొరేషన్లకు సంబంధించి అర్హత వయస్సును నిర్ధారిస్తారన్నారు. రుణ సహాయాన్ని పొందడానికి బ్యాంకుల నిర్ధారించిన నిబంధనలను పాటించాలన్నారు. ఇందులో మహిళలకు 33% ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో లబ్ధి పొందిన వారికి ఇందులో స్థానం ఉండదని మొదటిసారి దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులకు 30 నుంచి 50% వరకు వివిధ సెక్టార్లలో సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా 1550 యూనిట్లు, బీసీ జనరిక్ మెడికల్ షాపులు 32 యూనిట్లు, కార్పొరేషన్ ద్వారా 240 యూనిట్లు, ఈడబ్ల్యూఎస్ జనరిక్ మెడికల్ షాపులు 41 యూనిట్లు, కాపు చంద్రన్న స్వయం ఉపాధి ద్వారా 379 యూనిట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1026 యూనిట్లు, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 1723 యూనిట్లు, క్రిస్టియానిటీ మైనారిటీ ద్వారా 7 యూనిట్లు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఎనిమిది కార్పొరేషన్ల ద్వారా మొత్తం 4998 యూనిట్లకు గాను రూ 80.15 కోట్ల లక్ష్యంతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుండగా.. ఇందులో 1651 యూనిట్లు గాను రూ.20.29 కోట్లు లక్ష్యంతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే రుణ సహాయాన్ని అందించడానికి 8 కార్పొరేషన్లకు గాను బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు.లబ్ధిదారుల విషయంలో సెలక్షన్ కమిటీ తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. లబ్ధిదారుల ఎన్నిక పారదర్శకంగా జరగాలని, అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే సబ్సిడీ సకాలంలో లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ నిధులను స్వాహా చేసిన అధికారులపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎంపీడీవోలు మండలాలలో ఉన్న పుష్కలమైన వనరులను వినియోగించుకొని మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అన్ని మండలాల ఎంపీడీవోలకు మండలాల అభివృద్ధి వ్యూహంపై అవలంబించాల్సిన వ్యూహాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్వర్ణాంధ్ర విజన్ భాగంగా రాబోవు ఐదు సంవత్సరాలకు ఆయా మండలాల అభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాబోవు ఐదు సంవత్సరాలకు మండల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. వాటిని పవిత్ర గ్రంథంగా భావించి నూతన ఉత్సాహంతో పని చేయాలన్నారు. ఆయా గ్రామాలు మండలాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీరు హెల్త్,ఎడ్యుకేషన్,న్యూట్రిషన్, వ్యవసాయం, మౌలిక వసతుల వంటి వాటిపై ఎక్కువ దృష్టి సారించి మండల ముఖచిత్రాన్ని మార్చాలన్నారు. మండలాల్లో స్వయం ఉపాదితో పాటు చిన్న మధ్య తరహా పారిశ్రామిక వేత్తలుగా మార్చడానికి దృష్టి సారించాలన్నారు.అలాగే అన్ని మండలాల ఎంపీడీవోలు కమిషనర్లు ఆయా గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారక వేదికలో ఇచ్చిన అర్జీదారుని ఇంటికి వెళ్లి, అర్జీదారులతో సెల్ఫీ దిగి సమస్యను నిశితంగా పరిశీలించి పరిష్కార మార్గం అందించాలన్నారు. ప్రణాళిక ఆధారంగా మండలాలలో వచ్చే ఏప్రిల్ నుండి ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి సుస్థిరమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. గ్రామాల వారీగా మౌలిక వస్తువుల మాస్టర్ ప్లాన్ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రాధాన్య క్రమంలో నిధులు వెచ్చించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ పరిధిలో ఇంకా మిగిలి ఉన్న సిటిజెన్సును త్వరితగతిన మ్యాపింగ్ చేయాలన్నారు. అలాగే ఉపాధి హామీ పనుల్లో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఫామ్ పాండ్స్ ప్రతి రైతు పొలంకు ఇచ్చేందుకు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో స్వయం సహాయక బృందాలకు 10 నుంచి 20 లక్షల వరకు రుణ సహాయం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని అందుకు అనుగుణంగా జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచుకొని చిన్న మధ్యతరహా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఆదిశేషా రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడి డా.హెచ్ వెంకట సుబ్బయ్య,డి.ఆర్.డి.ఎ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పీడీ కిరణ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహ, కడప కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,డి ఎల్ డి ఓ సుబ్రమణ్యం, ఎల్డిఎం జనార్దనం, జడ్పీ సీఈఓ ఓబులమ్మ, తదితర అధికారులు హాజరయ్యారు.

# కోడి పందెం ఆడుతున్న వారిని అరెస్టు చేసిన ఎస్ఐ మధుసూదన్ రావు

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఎగువపల్లి దిగువపల్లి మధ్యలో మామిడి చెట్ల వద్ద కోడిపందెం ఆడుతూ ఉండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు కోడిపందెం ఆడుతున్న వారిని దాడి చేసి పట్టుకున్నారు. ఇద్దరు మాత్రం దొరికినట్టు మిగతావారు పారిపోయినట్టు సమాచారం. వారి వద్ద నుండి రెండు కోళ్లు, 5200 రూపాయలు నగదు దొరికినట్టు అలాగే, వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. ఎస్ఐ, మాట్లాడుతూ కోడిపందెం ఆడుతూ పారిపోయిన వారిని వెంటనే పట్టుకుంటామని ఆయన అన్నారు. అలాగే మండలంలో ఎక్కడైనా కోడి పందాలు ఆడిన, జూదాలాడిన, అక్రమంగా బెల్ట్ షాపులు పెట్టిన, ఇలాంటి వారిపై, ఉక్కుమా ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోపవరంలో వైభవంగా శ్యామలాదేవి గ్రామోత్సవం



చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పుష్పగిరి రోడ్డులో వెలసిన శ్రీ మాతంగి శ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి గ్రామోత్సవం గోపవరం గ్రామంలో వైభవంగా జరిగింది.బుధవారం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్యామలాదేవి ఆలయం వద్ద నుంచి మూల విరాట్ మూర్తిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి మంగళ వాయిద్యాలతో,కోలాట నృత్యంతో తీసుకువచ్చి గోపవరం గ్రామంలో వీధివిధినా ఊరేగింపు నిర్వహించారు.గ్రామోత్సవంలో భాగంగా పల్లకీలో కొలువుదీరి ఇళ్ళ ముందుకు వచ్చిన శ్రీ శ్యామలాదేవి అమ్మవారికి భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. మహిళలు వార పోసి కొబ్బరికాయలు సమర్పించారు.గ్రామోత్సవం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

# జెస్సికి ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ మండల శాఖ వితరణ

## విజేతలను సత్కరించిన అధ్యాపకులు




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ఇటీవల కాలంలో జాతీయస్థాయిలో జంప్ రోప్ క్రీడల నందు బంగారు పథకాన్ని సాధించిన గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని మట్టిలో మాణిక్యం చిత్రాల జెస్సికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ బ్రహ్మంగారిమఠం మండల శాఖ వారు ఆమె అంతర్జాతీయస్థాయిలో జపాన్ నందు జరగబోవు పోటీలకు అర్హత సాధించిన నిరుపేద గ్రామీణ క్రీడాకారిణి ప్రోత్సహిస్తూ ఆమెకు ఆర్థికంగా తోడ్పాటుగా తమ వంతుగా ఐదు వేల సహాయాన్ని బ్రహ్మంగారిమఠం మండల శాఖ బాధ్యులు జి.బాబు, జి.గురవయ్య, ఎం.హరినాథ్, ఎం. వీరనారాయణ, సి.సుబ్బయ్య, అన్వర్ భాష మొదలగు వారు కలిసి ఆమెకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న జెస్సి జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో జరుగు క్రీడలకు ఎంపిక కావడం మన మండలానికి గర్వకారణమని ఒక ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అటు చదువులోనూ ఇటు క్రీడల్లోనూ కార్పోరేట్ స్థాయికి తగ్గ వారితో పోటీపడుతూ ఎందులో కూడా గ్రామీణ ప్రాంత విద్యార్థులు తక్కువ కాదని నిరూపించిన చిత్రాల జస్సీని మనస్ఫూర్తిగా తాము అభినందిస్తున్నామని రానున్న కాలంలో మా శాఖ తరపున వారికి ఎప్పుడూ తోడ్పాటుగా ఉంటామని వారు తెలియజేశారు వారితో పాటు స్థానిక బాలికల వసతి గృహ సముదాయం వార్డెన్ వెంకటేశ్వరమ్మ ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు అనంతరం మేధా డిఫెన్స్ అకాడమీనందు జరిగిన ఐదవ సీనియర్ ఇంటర్ డిస్టిక్ జంప్ రోప్ ఛాంపియన్షిప్ నందు విజేతల నిలచిన పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయ బృందం సత్కరించారు ఈ జంప్ రోప్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు కాయిన్ ఎర్త్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ సింగ్ వారి కుటుంబ సభ్యులు భోజన సదుపాయాన్ని కల్పించారు.

# బద్వేల్‌లో పచ్చదనమే ప్రాముఖ్యత

## బిజెపి నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి



బద్వేల్‌టౌన్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలో పచ్చదనమే ప్రాముఖ్యతగా సుమారు పదివేల చెట్లను నాటే నాటి సంరక్షించే బృహత్కర కార్యక్రమాన్ని సీనియర్ బిజెపి నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు బద్వేల్ లో దాదాపు 1000 మొక్కలు నాటి వాటిని పరిరక్షించే విధంగా నిరంతరాయంగా కృషి చేస్తున్నము ప్రముఖ గైనకాలజిస్ట్ పద్మావతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హాస్పిటల్ అధినేత తెలిపారు. బద్వేల్ మున్సిపల్ కమిషనర్, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

# కర్ణ వెంకటలక్షుమ్మ నేత్రదానం అంధులకు చూపు



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలం కర్ణపాపాయ పల్లి గ్రామానికి చెందిన కర్ణ వెంకటలక్షుమ్మ (60 సంవత్సరాలు) ఆమె కుమారులు రాజవర్ధన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కుమార్తె రూపాదేవి, కోడళ్ళు శ్రీదేవి, శారదా, శివారెడ్డి, మనవరాలు చరిత లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి,బంధువులు లేదా సన్నిహితులు ఎవరు మరణించిన నేత్ర దానానికి వయసు పరిమితం కాదని, అంధత్వం తో ఈ లోకాన్ని చూడలేక పోతున్న అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలనే సంకల్పం తో 9866727534 లేదా 7093204537లకు సంప్రదించి, ఈ పుణ్యకార్యానికి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు,బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం అభినందనలు తెలిపారు.

# వేంపల్లె సబ్ రిజిస్ట్రార్‌పై మంత్రికి పిర్యాదు

వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ పై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌కు టిడిపి నేత ఎద్దుల శేషారెడ్డి పిర్యాదు చేశారు. కుడుముల నారాయణ రెడ్డి అనే వ్యక్తి బోమ్మేపల్లె లీలావతి అనే అమెకు డబ్బులు ఇవ్వడం జరిగింది. అ డబ్బులు తిరిగి ఇవ్వక పోవడంతో నారాయణ రెడ్డి అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించడంతో డబ్బులు ఇచ్చే వరకు బోమ్మేపల్లె లీలావతికి సంబంధించిన ఆస్తులను విక్రయించరాదని కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు టిడిపి నేత ఎద్దుల శేషారెడ్డి తెలిపారు. అయితే వేంపల్లె ఇన్ ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ ఈశ్వరయ్య కోర్టు ఆదేశాలను ధిక్కరించి బోమ్మేపల్లె లీలావతి అనే ఆమె ఇతరులకు భూములు విక్రయించడంతో భూములకు సంబంధించిన వేంపల్లె ఇన్ ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ ఈశ్వరయ్య రిజిస్ట్రేషన్ చేశాడని మంత్రికి పిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాలను కూడ లెక్క చేయకుండా భూములను రిజిస్ట్రేషన్ చేసిన ఇన్ ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ కూడ రిజిస్ట్రేషన్ డిఐజికి వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవాలని నివేదిక పంపినట్లు టిడిపి నేత శేషారెడ్డి తెలిపారు. అలాగే వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్కెట్ సమీపంలో కి మార్చాలని మంత్రికి వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు.

# కార్మిక ,కర్షక, ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్



బద్వేల్ టౌన్, మేజర్ న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వ కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ అనుకూల, ప్రజావ్యతిరేక విధానాన్ని కొనసాగించింది. గురువారం ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రగతిశీల, ప్రజా సంక్షేమ ఉద్దేశాలను ముసుగుగా ఉపయోగించుకుంటూ, మోసపూరిత విధానాలను, వేతన ఉద్యోగులు, స్వయం ఉపాధిలో ఉన్న కార్మికుల ఆదాయ స్థితిగతులను పూర్తిగా విస్మరించిందని స్థానిక తంతి తపాలా (పోస్టల్) కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ మందగించడం, కోట్లాది మంది ప్రజల జీవనోపాధిపై దాని ప్రభావం, మరోవైపు కార్పొరేట్ కంపెనీలు రికార్డు స్థాయిలో లాభాలను ఆర్జించడం. ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్యాని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇరుపోతు ఓబులేసు, పులి శ్యాం ప్రవీణ్, పట్టణ కో కన్వీనర్ పి.సి.కొండయ్య, పట్టణ నాయకులు సగిలి రాయప్ప,చెప్పలి సుబ్బరాయుడు, దియ్యాల హరి,కాకర్ల బాబయ్య, ముడియం చిన్ని,యస్.ప్రవీణ్ కుమార్, గంప సుబ్బారాయుడు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రవీన్ కుమార్, అశోక్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు, ఫోటో-వీడియో గ్రాఫర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె మస్తాన్ షరీఫ్, శ్రామిక మహిళ సంఘం పట్టణ నాయకురాళ్లు షేక్ ఖైరూన్ బీ,గంప అనంతమ్మ,రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శిల్ప చిత్రలేఖనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



కలసపాడు, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్యార్థులు వారి సమయాన్ని టీవీలకు మొబైల్స్‌కు అంకితం కాకుండా ఆటలు పాటలు శిల్ప చిత్ర లేఖనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని "లలిత కళాభిరామ పించం" చైర్మన్, శిల్ప చిత్ర కళా రత్న అవార్డు గ్రహీత, కేంద్రీయ విద్యాలయ ఫైన్ ఆర్ట్స్ అధ్యాపకులు ,గొల్లపల్లి జయన్న తెలిపారు. బుధవారం ఆయన శిల్ప చిత్రలేఖనాలపై విద్యార్థులకు సులువైన పద్ధతిలో వారి మనసుకు హత్తుకు పోయే విధంగా డ్రాయింగ్ వేయటం నేర్పించాలని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో ఫైన్ ఆర్ట్స్ కలల పైన, ఎల్కేజీ నుండే వివిధ రకాల బొమ్మలను, గుర్తించి వాటికి అనుకూలమైన రంగులను వేసి విద్యార్థుల మనసు, ఉపాధ్యాయున్ని ఆకట్టుకునేలా ఉండాలని తెలిపారు. ఆ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను అవగాహన చేసుకుంటూ ఊహాచిత్రాలతో సమాజాన్ని ఆశ్చర్యపరిచే విధంగా తయారు చేయాలన్నారు.

# ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి



వేంపల్లి, మేజర్‌న్యూస్:జంతు సంక్షేమ పక్షోత్సవాలను పురస్కరించుకుని జిల్లా జంతు సంక్షేమ సంఘం వేంపల్లి మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పీ. వీ. ఉష ప్రథమ బహుమతి సాధించినట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలియజేశారు. వేంపల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ కె. మంగేశ్వర రావు విద్యార్థినికి జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు స్టాలిన్ ఐజాక్, సహాయ సంచాలకులు డాక్టర్ సి .రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ ఎం. సాధిక్ భాష, జంతు సంక్షేమ సంఘం సభ్యులు గోవర్ధన్, సుమన్ పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగ , కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సిఎస్ విజయానంద్ కలిసి ఏఐటియుసి విద్యుత్ కార్మిక సంఘం నాయకులు



కలసపాడు, మేజర్‌న్యూస్:రాష్ట్రంలోని విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ, సరఫ రాలలో పనిచేస్తున్న ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి. రామలింగారెడ్డి ప్రధాన కార్యదర్శి పొన్న శివయ్యలు కోరారు. బుధవారం విజయవాడలోని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను వారి క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో 30 వేల పైచిలుకు ఒప్పంద ప్రతిపాదికన కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజేషన్ చేయాలని , పిఆర్సి అరియర్స్ ఇవ్వాలని , గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లకు ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని , ఎలక్ట్రిసిటీ బోర్డు సర్వీస్ రూల్స్ అమలు చేయాలని , విద్యుత్ ఉద్యోగులకు ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ గా మార్పు చేసి పాత విధానంలో పెన్షన్ అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగులకు నగదురహిత అపరిమిత ఆరోగ్య పాలసీని తీసుకు రావాలని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లా డుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికుల సమస్యలు అన్నింటి పైన అవగాహన ఉందని ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. బ్రహ్మానందరెడ్డి,ఏపీ గ్రామ వార్డు ఎనర్జీ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే.మల్లికార్జున రెడ్డి, ఎపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సాక శ్రీనివాస శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసోబు, వైస్ ప్రెసిడెంట్ ఎం. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో విదేశీ బీమా కంపెనీలు వద్దని కొవ్వొత్తుల ప్రదర్శన

## ఎల్ఐసి ఉద్యోగ సంఘం నాయకులు




కడప సిటీ, మేజర్ న్యూస్ : విదేశీ కంపెనీలు దేశ భద్రతకు, ప్రజల సమాచార గోప్యతకు ముప్పు అని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. దేశవ్యాప్త పిలుపుమేరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన మేరకు బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచడం తగదని అన్నారు. ఎల్ఐసి ఏజెంట్లతో, పెన్షనర్లతో కలిసి నిర్వహించిన నిరసన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీలను నేరుగా ఆహ్వానించడంతో బీమారంగానికి, పాలసీదారులకు మేలు చేయదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు బీమా రక్షణను విస్తరింపజేసి పాలసీదారులకు సకాలంలో చెల్లింపులు చేస్తూ దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసికి స్వయం ప్రతిపత్తి ఇవ్వాల్సి ఉండగా, కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని అన్నారు. పార్లమెంటులో ఎఫ్డిఐని పెంచుతూ బీమ చట్ట సవరణ బిల్లు తీసుకువస్తే సమ్మెకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. అలాగే పాలసీ ప్రీమియంల మీద కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ నాయకులు లక్ష్మీరాజా, కళ్యా సుధాకర్, డాక్టర్ శ్రీ ఓబుల్ రెడ్డి, డాక్టర్ రాజా వెంగల్రెడ్డి నాగమని రెడ్డి, రాజశేఖర్ రాహుల్ జగదీష్ రామకృష్ణారెడ్డి, యూనియన్ల నేతలు సుధీకర్,నిత్యానంద రెడ్డి, అక్బర్ బాషా, వసుప్రద, వారిజాతమ్మ, రత్నకిషోర్, జె.రఘు, శ్రీనివాస్ కుమార్, జయచంద్ర, అప్పయ్య, చిన్నయ్య, శ్రీనివాససులు, యల్లయ్యలి ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సంఘం కన్వీనర్ వసుప్రధ ఉద్యోగులు,ఏజెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పేరణ తరగతులను ప్రారంభం

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయప్రకాశ్

చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ సంక్షేమ గృహాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసినదే అన్ని రకాల సదుపాయాలతో అద్భుతమైన సౌకర్యాలతో పక్కా భవనాలు నిర్మించి చిట్వేలిలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఉంది నేడు కోడూరు తాలూకాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల పాఠశాలలో చదువుతూ ప్రభుత్వ వసతి గృహంలో ఉండే విద్యార్థులందరికీ ప్రేరణ తరగతులు నిర్వహించడం పై అందుకు చిట్వేలు వేదిక కావడం చాలా మంచి పరిణామం స్థానిక సంక్షేమ శాఖ అధికారులు నిరంతర పర్యవేక్షణ వసతి గృహం పై ప్రజలకు సదాభిప్రాయం ఉంది అక్కడ పనిచేస్తున్న అధికారులు పనితీరుపై సర్వత్ర ప్రశంసలు వస్తున్నాయి నేడు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలలో భయం తొలగించాలని ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ హాజరై అయినారు జిల్లా అధికారి జయప్రకాష్ మాట్లాడుతూ పరీక్షలు రాసే విధానాన్ని పిల్లలకు వారికి అర్థమయ్యే రీతిలో తెలియజేశాడు కష్టపడి చదివి అటు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన అభిలాషించారు పరీక్షలు అంటే భయపడవద్దని కష్టపడి చదివితే కచ్చితంగా మీరు ఉత్తీర్ణులు అవుతారని ఆయన తెలియజేస్తూ ప్రభుత్వం మీకు అన్ని రకాల సదుపాయాల సమకూర్చి మాలాంటి అధికారులను నియమించి సేవ చేస్తుందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యానందిస్తూ అన్ని రకాల సదుపాయాలు కల్పించడం మంచి పరిణామము అన్నారు కోడూరు ఏఎస్డబ్ల్యుఓ ఎస్ శ్రీనివాసు మూర్తి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు



ఏబీఎన్ ప్రసాద్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రమశిక్షణ లవర్చుకోవాలని తెలియజేశారు చిట్వేలి మండలంలో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను కష్టాలను చూసి వెంటనే చెల్లించే గుణం ఉన్న ఇంతియాజ్ విద్యార్థులకు తనదైన చర్యలో తెలియజేశారు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కష్టపడి చదవండి ఖచ్చితంగా మీరు ఉత్తీర్ణులు అవుతారు అని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహము చిట్వేల్ నందు 10 తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో కోడూరు తాలూకా నందు హాస్టల్ లొ 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి ఎన్.జయప్రకాశ్, కోడూరు సహాయ సంఘీక అధికారి ఎస్.శ్రీనివాస మూర్తి, హెచ్ఎం. ఎబిఎన్ ప్రసాద్, వసతి గృహ సంక్షేమ అధికారులు కిరణ్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు

# వేములలో సెనగ పంట కోత ప్రయోగాలు



వేముల, మేజర్‌న్యూస్ : వేముల మండలంలోని స్థానిక వేములలో బుధవారం ఉదయం వేముల రెవిన్యూ పరిధిలో ఇన్సూరెన్స్ కంపెనీ, కంపెనీ ప్రతినిధుల సమక్షంలో మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి శనగ పంటలో ఎంపిక చేసిన రైతుల పొలాల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ వేముల రెవిన్యూ గ్రామంలో శనగ పంటలో నాలుగు చోట్ల పంట కోత ప్రయోగాలను ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు విష్ణు వర్ధన్ మరియు పవన్ ల సమక్షంలో నిర్వహించి దిగుబడిని అంచనా వేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5.5 విస్తీర్ణంలో ఒకటవ ప్లాట్ లో 2.100 కేజీలు, రెండవ ప్లాట్లో 2.5 కేజీలు, మూడవ ప్లాట్లో 1.09 కేజీలు, నాలుగవ ప్లాట్‌లో 1.90 కేజీలు, దిగుబడి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు విష్ణువర్ధన్, పవన్, వి.హెచ్.ఏ.హారిక, ఎంపీఈవోలు నందిని, ఎలీషా, విఆర్ఏలు రమణయ్య, ఆశ, రైతులు పాల్గొన్నారు

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ యువకుడు మృతి



వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కడప తాడిపత్రి జాతీయ రహదారి రామిరెడ్డి కొట్టాలు గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందాడు, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు కమలాపురంకు చెందిన ముగ్గురు యువకులు ఆధార్ కార్డు అప్డేట్ పరపస్ కోసం కడపకు వెళ్లి ద్విచక్ర వాహనంలో ముగ్గురు యువకులు వస్తుండగా రామిరెడ్డి కొట్టాలు గ్రామం దాటగానే టీజీపల్లి నుంచి ఎదురుగా ద్విచక్ర వాహనంలో ఒక వ్యక్తి రావడంతో ప్రమాదవశాత్తు రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో కమలాపురంకు చెందిన యువకుడు చందు 18 అక్కడికక్కడే తల పగిలి మృతి చెందాడు, మృతునికి అమ్మ నాన్న ఒక తమ్ముడు ఉన్నట్లు సమాచారం, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# వెల్లటూరులో జర్మన్ బృందం పర్యటన

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: జర్మన్‌కు చెందిన జాతీయ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధి బృందం బుధవారం 5వ తేదీన జిల్లాలోని పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది. జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలనలో భాగంగా ఈ నెల 3 వ తేదీ నుండి 7 వరకు చేస్తున్న పర్యటనలో భాగంగా బుధవారం వెల్లటూరులో మెంటార్ , ఇంటర్న్ మరియు రైతు హరిప్రియ పొలంలోని ఐజీజీఏఆర్ఎల్ (ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్ యొక్క ప్రయోగాత్మక ప్లాట్‌ను సందర్శించారు. విదేశీ బృందానికి చెందిన మార్క్ ఫ్రీన్, అన్నా బెరెజోవ్‌స్కాజా, సంగీత అగర్వాల్, సేర్వి నాబూర్స్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు. బృంద సభ్యులు హరిప్రియ పొలంలో విత్తన గుళికల విధానాన్ని ఉపయోగించి వేసిన అలసంద ప్రయోగాత్మక ప్లాట్‌ను పరిశీలించి ప్రయోజనాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు విత్తన గుళికల తయారీ విధానాన్ని డెమో పద్ధతిలో ప్రత్యక్షంగా ప్రదర్శించి వాటి ప్రయోజనాలను వివరించారు. విత్తన గుళికల విధానం వల్ల విత్తనాలు 6 నెలల వరకు జీవంతో ఉండి, తక్కువ తేమలో (కనీసం 10-15 మి.మీ.) కూడా మొలకెత్తే సామర్థ్యం పెరుగుతుందని, అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం, మరియు వ్యాధి-పురుగు



నిరోధకతకు విత్తన గుళికలు ఎంతో తోడ్పడతాయని రైతులు బృంద సభ్యులకు వివరించారు. ఈ బృందం గంగిరెడ్డిపల్లి లోని రైతు సేవా కేంద్రం ను సందర్శించి కేంద్రం ద్వారా రైతులకు అందుతున్న సేవలను, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహానికి తీసుకొంటున్న చర్యలను సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు, జి. మురళీధర్, అకాడమీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివారెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్, అదనపు డీపీఎం వసంత కుమారి, థిమాటిక్ లీడ్ లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కలసపాడు,మేజర్‌న్యూస్: కడప జిల్లా కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామంలో మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమంలో భాగంగా పుల్లారెడ్డి పల్లె గ్రామం నందు వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కలసపాడు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు గుడిమే రామ్మోహన్ సీనియర్ నాయకులు సగిలి రాయప్ప గుడిమే సుదర్శన్ వద్దె పోగు సత్యం యంబడి సింగరయ్య ఎంఆర్‌పిఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఇఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి ఈరి బాలజోజి బద్వేల్ నియోజకవర్గ ఎంఈఎఫ్ ఆర్థిక కార్యదర్శి సగిలి సుమన్ కలసపాడు మండల ఎంఈఎఫ్ అధ్యక్షులు సగిలి ప్రసాద్ పాల్గొని హైదరాబాదులో జరిగే లక్షడప్పులు వేయి



గొంతులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# 5వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిట్ జంప్ రోప్ ఛాంపియన్‌షిప్ కైవసం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : 5వ సీనియర్ ఇంటర్ డిజిట్రిక్ట్ జంప్ రోప్ ఛాంపియన్‌షిప్ 2024-25 మేధా డిఫెన్స్‌లో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో ఓవరాల్ చాంపియన్ షిప్‌ను జిపిహెచ్ఎస్ బాయ్స్ మైదుకూరు, కడప, జట్లు కైవసం చేసుకున్నాయని నిర్వాహకులు తెలిపారు. బెస్ట్ పర్ఫార్మెన్స్ జట్టు గా జేపిహెచ్ఎస్ గర్ల్స్ బి. మటం కైవసం చేసుకుందన్నారు. జేపిహెచ్ఎస్ బాయ్స్ మైదుకూరు హెడ్ మాస్టర్ గోసెట్టి రామమోహన్ గారు, ఫిజికల్ డైరెక్టర్లు వినోనియార్, చంద్రవతి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## గీత కార్మికులకు మద్యం షాపు కేటాయింపు తేది పొడిగింపు... ఎక్సైంజ్ సిఐ సుబ్బారెడ్డి



**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు ఎక్సైజ్ పరిధిలో ఈత కార్మికులకు, గాండ్ల కులానికి చెందిన వారికి మద్యం షాపులను జిల్లా ఎక్సైజ్ శాఖ రెండు షాపులను కేటాయించిందని గతంలో దరఖాస్తులు గడువు 5 వ తేది వరకు ఉండగా ప్రస్తుతం ఈనెల 8వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గడువు పొడిగించారని ఈ నెల 10వ తేదీన రాయచోటి లోని కలెక్టర్ కార్యాలయంలో లక్కీ డ్రా జరుగుతుందని పీలేరు ఎక్సైజ్ సీఐ సుబ్బారెడ్డి బుధవారం సాయంత్రం తెలిపారు. పీలేరులో ఒక మద్యం దుకాణం గాండ్ల కులస్తులకు, కలకడ మండలం లో ఈడిగ కులానికి ఒక మద్యం షాపు కేటాయించారని ఆసక్తిగలవారు ఎంతమందైన ఒక వ్యక్తి రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని ఈ నగదు తిరిగి వాపసు ఇవ్వదని . డిపాజిట్ సొమ్ముతోపాటు కులాలకు సంబంధించిన సర్టిఫికెట్లు జతపరచాలని సిఐ సుబ్బారెడ్డి తెలిపారు.

## 9న జరిగే ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

– యంగ్ ఇండియా పౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ పిలుపు




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఈనెల 9వ తేదీ అనగా (ఆదివారం) వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో బి.కొత్తకోట పట్టణం,రంగసముద్రం రోడ్డు,శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీ నందు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య నిపుణులు నుంచి స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ,ప్రోస్టేట్ క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్,స్త్రీ పరిశు భ్రతపై అవగాహన సదస్సు,క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించబడునున్నారు.ముఖ్యంగా ఈసీజీ,ఎకో,క్యాన్సర్ స్క్రీనింగ్ తదితర పరీక్షలు ఉచితంగా చేయబడునన్నారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు డాక్టర్ లోకేష్ భరణి 7799110121, 953519 7749 మరియు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ 9916073322 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఆంజనేయ స్వామి, సోమేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కించిన అధికారులు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం05-02-2025 వ తేదీన చిట్వేలి గ్రామములోని బక్తాఆంజనేయస్వామి మరియు సోమేశ్వరస్వామి దేవస్థానంలలో దేవాదాయశాఖ హుండీలెక్కింపుల కార్యక్రమము చేపట్టింది బక్తాఆంజనేయస్వామి దేవస్థానంలో 32475/- రూపాయలు సోమేశ్వరస్వామిదేవస్థానంలో =401430/- రూపాయలు ఆదాయం వచ్చిందని దేవాదాయశాఖ ఈవో కొండారెడ్డి గారు తెలిపారు ఈకార్యక్రమములో గ్రామప్రజలు తోట శ్రీనివాసులురెడ్డి, మాజీధర్మకర్త ఇరసారెడ్డి, వెంకటేశు నరసింహులు, కిరణ్, పాల్గొన్నారు



# రైతులు,పశువులు దేశానికి విలువైన సంపద

– పూర్వపు వ్యవసాయ పద్ధతులతో ప్రజల ఆరోగ్యానికి భరోసా – స్వేచ్ఛా సేవా సంస్థ వ్యవస్థాపకులు యశోదర వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రైతులకు అండగా నిలిస్తే దేశానికి సంపద ఆరోగ్యమని స్వేచ్ఛా ఎన్జీవో యశోదర అన్నారు.బుధవారం స్థానిక బైపాస్ రోడ్డు గోపాలవరం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో యాంత్రిక విధానాలతో ప్రజలు తీవ్రమైన అనారోగ్యం బారిన పడుతున్నారని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం,సమాజం చేయూత ను అందించి తిరిగి పురాతన సాంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయాన్ని చేపడితే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంతోపాటు దేశానికి విలువైన సంపద లభిస్తుందని సూచించారు.వ్యవసాయ యాంత్రీకరణ విధానం వల్ల అత్యధిక శాతం ప్రజల్లో దయాబెటిస్ వస్తోందన్నారు.మన పూర్వీకులు అన్నాన్నె ఆహారంగా భుజించేవారని ఏనాడు వారు క్యాన్సర్, అనారోగ్యం బాడిన పడలేదని దయాబెటిస్ వారి దరి కూడ చేరలేదని గుర్తుచేశారు.పంట పండిన తర్వాత ఆ పంటను తీయడంలోను,ఉపయోగించు కోవడానికి ముందు ధాన్యం పొట్టు కోల్పోవడం వలన గ్లోకోజ్ స్థాయి పెరిగి దయాబిటిస్ వస్తోందన్నారు.



అంతే కాకుండా భూమి పోషకాలు కోల్పోవడం జరిగిన దృష్ట్యా దిగుబడి కోసం రసాయిన ఎరువులు వినియోగం పెరిగి సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు కనుమరుగు కావటం కూడా కారణమన్నారు. ముఖ్యంగా వరిపంట విషయంలో పంట కోసిన తర్వాత కుప్పవేసి వారం రోజులు ముగ్గిన అనంతరం పంటనుర్పిడి చేస్తే గ్లూకోస్ స్థాయి తగ్గి వాటిని తీసుకుంటే తీసుకున్న వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని వివరించారు.ఇక మన పూర్వీకుల ఆరోగ్య నియమాలే ఇందుకు నిదర్శన మని గుర్తుచేశారు.దేశానికి వెన్నెముకైన రైతన్నకు ప్రభుత్వం సమాజము అండగా నిలిచి ఆదరించినప్పుడే సంపద ఆరోగ్యం సమృద్ధిగా ఉంటుందని స్పష్టం చేశారు.రైతులు ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేయకుండా ఆరోగ్యపరమైన వ్యవసాయ ఉత్పత్తులను తయారు చేస్తే మంచి మార్కెటింగ్ తోపాటు ఆదాయ వనరులు కూడా పుష్కలంగా ఉంటాయన్నారు.పురాతన సాంప్రదాయ పద్ధతులలో ఆహార నియమాలను వ్యవసాయ పద్ధతులను ఆచరిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సంపద సమకూరుతుందని చెప్పారు.దేశానికి రైతులు పశువులు విలువైన సంపదని ప్రతి ఒక్కరూ ముఖ్యంగా కూరగాయలను ఆకుకూరలను వినియోగించడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు.నేడు ఫ్రిడ్జ్ లో పెట్టిన ఆహార పదార్థాలను వినియోగించుకోవడం వల్ల మంచి బ్యాక్టీరియా అభివృద్ధి చెందకుండా శరీరంలో చెడ్డ బ్యాక్టీరియా పెరిగిపోయి అనేకరకాలజబ్బులు బారిన పడుతూ ఉన్నామన్నారు. ఈ పరిస్థితులకు స్వస్తి పలకాలంటే సేంద్రీయ వ్యవసాయం పురాతన పద్ధతులు ఎంతో శ్రేయస్కరమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు వరదారెడ్డి నారద రెడ్డి,బండి ఆనంద్,గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్,గోపాలవనం నిర్వాహకులు రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## పల్లెకుపోవు దారిని ఆక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

– బంగారు కొత్తపేట వాసుల డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** 15 సంవత్సరాలుగా రహదారి సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు,అధికారుల చూట్టూ తిరుగుతున్న పరిష్కరించడం లేదని మదనపల్లె మండలం పొన్నీటిపాలెం పంచాయతీ,బంగారు కొత్తపేట వాసులు వాపోతున్నారు.బుధవారం ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తమ గోడు వెల్లబోసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రహదారి ఆక్రమించిన వారికి గ్రామస్థులకు తరచూ గొడవలు జరుగుతున్నాయి.ఈ విషయమై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గత 15 ఏళ్లుగా సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నారు.దారి కేటాయించిన స్థలాన్ని అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకోవడం జరిగిందని వెల్లడించారు. రాకపో కలకు తీవ్ర ఇబ్బందిగా మారింది.ఓ కుటుంబం దారి ఆక్రమించుకోవడంతో ఇతరుల స్థలాల్లో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇతరులు కూడా అభ్యంతరం వ్యక్తం చేయడంతో తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి.సమస్యను పరిష్కరించి దారి సౌకర్యం కల్పించాలంటూ బంగారు కొత్తపేట వాసులు పలుమార్లు అధికారులను కలసి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ వాపోతున్నారు.




రెవెన్యూ,పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు.ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు.దారి సమస్య కోసం రోజూ గొడవలు జరుగుతున్నా అధికారులు,రాజకీయ నాయకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మల్లికార్జున, శోభ రాణి, శారదమ్మ, రత్న,భారతి, సుభద్రమ్మ, రాములమ్మ, భారతి,భవ్య,నాగ భూషణం,రెడ్డెప్ప,వెంకటేష్,శ్రీకాంత్,సుబ్బయ్య,వెంకటరమణ, జీవా, గంగిరెడ్డి, రెడ్డెమ్మ,టిడిపి నాయకులు తమ్మిశెట్టి రామకృష్ణ,హొటల్ శంకర్,రెడ్డి, గుణ, హరికృష్ణ,పూజారిఅంజి,శ్రీరామ్ ప్రసాద్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 16,17 తేదీలలో రైల్వేకోడూరులో జరిగే ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమల,వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణప్ప పేర్కొన్నారు.ఇందులో భాగంగా జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న భారతదేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ పుట్టుకతోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేక పోరాటంలో అగ్ర భాగాన నిలబడిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూనే భారతీయ కార్మిక వర్గాన్ని ఏకం చేసి ఐక్య పోరాటాలకు బాటలు వేసిందన్నారు.ఫిబ్రవరి 16,17 రెండు రోజులపాటు రైల్వేకోడూరులో ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా మొదటి మహాసభలను నిర్వహిం చు కుంటున్నామని,ఈ మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ముబారక్, మున్సిపల్ కార్మికులు నాగరాజు, పృథ్వీ, వంశీ, ఓబులేష్,శ్రీను, గంగులప్ప, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ముక్క రూపనంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, తిరుపతి... జిల్లా అందత్వ నివారణ సంస్థ, అన్నమయ్య జిల్లా సంయుక్తంగా నిర్వహించి ఉచిత కంటి వైద్య శిబిరం పుల్లంపేటలో ఆదివారం ఎస్‌బివిడి హై స్కూల్ గ్రౌండ్,పుల్లంపేటలో ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చి ఎటువంటి కంటి సమస్యలు ఉన్న తగిన వైద్య సౌకర్యాలను తీసుకోవాలని కోరుకుంటున్నాము.ఈ అవకాశాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నాము.మీ కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకండి ఉచిత వైద్య శిబిరానికి వెంటనే విచ్చేయండి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూడా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద ప్రజలందరికీ తెలిపారు.

## రక్తదానానికి యువత ముందుకు రావాలి

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి యువత ముందుండాలనిఅమానాథ్ సేవా సొసైటీ వ్యవస్థాపకుడు షేక్ అతావుల్లా అన్నారు.అన్నమయ్య జిల్లా రాయచోటి కి చెందిన స్.కె.అయేషా అనే గర్భిణీ స్త్రీ కి శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు ఏం రక్తము అత్యవసరం అవ్వగా అమానాత్ సేవా సొసైటీ వ్యవస్థాపకుడు షేక్ అతావుల్లా సంప్రదించగా స్.సబిద్ అనే యువకుడు చేత ఏం రక్తదానం చేయించారు అలాగే పీలేరు కి చెందిన నాగేశ్వరి అనే గర్భిణీ స్త్రీకి ఏం రక్తము అత్యవసరముగా ఫోజన్ బాషా అనే యువకుడు చేత ఏం రక్త దానాలు చేయించి షేక్ అతావుల మాట్లాడుతూ రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని, అది ఎందరికో ప్రాణదానం అవుతుందని తెలిపారు. రక్తదానం చేసిన యువకులకు సొసైటీ తరపున పేషంట్ వారి తరపున బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో హీబ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు మయాన మహమ్మద్ అలీ (పఠాన్). శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ ఎండి శివ శంకర్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వెంకటేష్, సులోచనమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని : సీఐటీయూ

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసి ,స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించలని సీఐటీయూ అల్ ఇండియా పిలుపు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిరస న కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్ట ణ కార్యదర్శి దాసరి విజయ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమ స్యలు పరిష్కరించాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4కోడ్ లుగా తీసుకురావడం దుర్మార్గమని తెలిపారు. అత్యంత దుర్మార్గమైన చర్యని భావించారు. విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్ లో కడపలో స్టీల్ ప్లాంట్‌ఏర్పాటు చేయాలని ఉన్నదని గుర్తు చేశారు. వాటి ఊసే ఎత్తకపోవడం నిన్న జరిగినటువంటి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో కడప ఉక్కు కోసం నిధులు కేటాయించకపోవడం అన్యాయమని తెలిపారు. కార్మికులు ఉద్యోగుల ద్వారా అధికారంలోకి వచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకంగా చేయడం దారుణమని తెలిపారు. దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరించడం వారి చేతగానితనానికి నిదర్శనం అని తెలిపారు. రాష్ట్రంలో కాంట్రాక్టు ,కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్ ,మున్సిపల్, విద్యుత్, ఆశా, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ప్రభుత్వ డిపార్ట్మెంట్లో పనిచేసే




కాంట్రాక్టు ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు మధ్యాహ్న భోజనం ,సర్వ శిక్ష ,విద్య, వైద్య రంగంలో పనిచేసే వారందరికి జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కలిగించాలన్నారు. ఆటో, హమాలీ ,బిల్డింగ్, తోపుడు తదితర అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షుడు ఏ వినయ్ కుమార్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మి కుమారి, నిర్మల దేవి,భారతి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మైకేల్ ,చిట్టిబాబు ,శ్రీనివాసులు,నాగేంద్ర, భాష, నాగరాజు ,లూక, దివాకర్ లు పాల్గొన్నారు.

# రాజీవ్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో బాల్యారంభ దశ సంరక్షణ : సీడీపీఓ సునీత

వేంపల్లి మేజర్ న్యూస్ :ప్రతి నెల 5 వ తేదీన ప్రతి అంగన్వాడి కేంద్రం నందు జరుపు తారని ఈ నెలకు సంబంధించి వేంపల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యం లో రాజీవ్ నగర్ కాలని లోని అంగనవాడి కేంద్రం నందు నిర్వహించినట్లు సిడిపిఓ సునీత తెలిపారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ అంశం మీద పిల్లల తల్లులకు అవగాహన కల్పించే భాగంగా తల్లులకు సమావేశం ను ఏర్పాటు చేశారని తెలియ చేసారు .బిడ్డకు 6సంవత్సరాల వయస్సు వచ్చేసరికి మెదడు అభివృద్ధి 90%వరకు అభివృద్ధి చెందుతుందని ఈ సమయం లో బిడ్డ శారీరక ఎదుగుదల చాలా ప్రాముఖ్యత వహిస్తుందని 0 నుండి6సంవత్సరాల వయస్సు గల పిల్లల దశను బాల్యారంభ దశగా గుర్తిస్తామని ఈ దశలో పిల్లల యొక్క పెరుగుదల పర్యవేక్షణ అనేది ప్రతినెలా బరువు ,ఎత్తును తీయడం ద్వారా తెలుస్తుందని చెప్పారు.వయస్సు కు తగ్గట్టు బరువు ,ఎత్తు ఉండటం అలానే ఎత్తుకు తగ్గట్టు బరువు కూడా ఉన్నట్లయితేనే బిడ్డ శారీరక మరియు మానసిక అభివృద్ధిని అంచనా వేయగలమని అందుకే ప్రతి నెల క్రమం తప్పకుండా బరువు ,ఎత్తులను పిల్లలకు వేయించి వారి పెరుగుదల దశను ప్రతి తల్లి అంగన్వాడి కార్యకర్త నుండి తెలుసు కొవాలని చెప్పారు.ఈ విధంగా క్రమం తప్పకుండా బరువు ఎత్తులను తీయటం జరిగితే పిల్లలో అభివృద్ధి దశ ఎంత వరకు ఉన్నదని తెలుసుకొని ఏమైనా ఆరోగ్య సమస్యఉంది అంటే గుర్తించి వాటి పట్ల కూడా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకొనేవారం అవుతాము కాబట్టి పిల్లల పెరుగుదల పర్యవేక్షణ పట్ల తల్లులు జాగ్రత్త వహించాలని చెప్పారు. తల్లులకు



పిల్లల యొక్క ఎత్తు బరువులను అంగన్వాడి కేంద్రం లో ఎలా తీస్తున్నారో అలానే ఈ వివరాలను పోషణ ట్రాకర్ ఆప్ నందు నమోదు చేసినట్లయితే బిడ్డ లోప పోషణ తో బాధ పడుతున్నారా లేక బక్క పలుచగా ఉన్నారా లేక పొట్టివాడుగా ఉన్నారా అనే విషయాలను పోషణ ట్రాకర్ ఆప్ తెలియ చేస్తుందని చెప్పారు.కాబట్టి పోషణ మరియు ఆరోగ్యం రెండు విషయాల పట్ల జాగ్రత్త వహించాలని అలాగే పభుత్వం నుండి అందే పోషక పదార్థాలను తప్పకుండా పిల్లలకు తినిపించాలని చెప్పారు. అంగన్వాడి కార్యకర్త శైలజ,అంగన్వాడి సహాయకు రాలు శిరీష,ఆశ కార్యకర్త స్వరూప తల్లులు హాజరయ్యారు

# వేముల లో కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు సమీక్ష సమావేశం

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల లో ఉన్నటువంటి శ్రీ శక్తి భవన్ నందు కమ్యూనిటీ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశాన్ని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల వ్యాప్తంగా మహిళా రైతులతో రైతు ఉత్ప త్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళా రైతులను కనీసం 12 మంది నుం డి 17 మందికి మించకుండా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి రైతు సంఘాలకు సాంకేతిక శిక్షణలు మరియు వ్యవసాయం అదారిత జీవనోపాదుల మెరుగుదలకు కావలసిన సూచనలు, పండిన పంటలకు గిట్టుబాటు ధర మార్కెటింగ్ సదుపాయాలు గ్రేడింగ్ విధానాలను ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ రైతు ఉత్పత్తిదారుల సంఘం తరఫున కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో మహిళల సంరక్షణ కొరకు గ్రామ సమాఖ్య సోషల్ యాక్షన్ కమిటీలు,మండల మహిళా సమాఖ్య సోషల్ యాక్షన్ కమిటీలు జెండర్ రిసోర్స్ సెంటర్ తో అనుసంధానంగా పనిచేస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం పైన మహిళా సంఘం సభ్యులకు అవగాహన కల్పించి సౌర విద్యుత్ పలకలను ఏర్పాటు చేసుకున్న దానికి ముందుకు వచ్చే డ్వాక్రా



మహిళలను గుర్తించాలని సూచించారు.ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ నిర్వహిస్తున్నటువంటి స్వయం సహాయక సంఘ సభ్యులకు పీఎం యఫ్ ఎం ఈ లోన్స్ అందజేయాలని కోరారు. శ్రీనిధి మేనేజర్ సాయి తేజ మాట్లాడుతూ శ్రీనిధి పొదుపులు, లోన్స్ మంజూరు 100% చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి, జైపాల్, హరికృష్ణ, నాగేశ్వరి ,గంగరాజు మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణులకు లబ్ధి చేకూర్చే పథకాలు అమలు చేయండి

వేంపల్లి, మేజర్‌న్యూస్ ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా బ్రాహ్మణులకు తక్కువ లబ్ధి కలుగుతుందని వారికి లబ్ధి కలిగే పథ కాలను పునః ప్రారంభించాలని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాద్ రావు కోరారు కడపలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి సవితను కలిసిన బ్రాహ్మణ సంఘం సభ్యులు గతంలో మాదిరిగా బ్రాహ్మణ కార్పొ రేషన్ పునరుద్ధరించి ఆ పథకాలను తిరిగి అమలు చేయాలని కోరారు. తొలుత గరుడ పథకాన్ని వెంటనే అమలు చేసి ఎంతోమంది బ్రాహ్మణులను ఆదుకోవాలని కోరారు ఇప్పటికే దాదాపు 100 మంది పైగా బ్రాహ్మణులు గరుడ పథకానికి దరఖాస్తులు చేసుకొని ఉన్నారని అధిక సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయని గత ప్రభుత్వం ఈ పథకం కింద ఎవరికి ఆర్థిక సాయం ఇంచ లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ పథకం ప్రారంభానికి చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు అంతేకాక కడప జిల్లాలో బీసీ కార్పొరేషన్ కింద బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా కేవలం 9 యూనిట్లకు మాత్రమే అవకాశం ఇస్తున్నారని ఆ సంఖ్యను 25 కు పెంచాలని దరఖాస్తు కడుపును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించాలని కోరినట్లు తెలిపారు అందుకు మంత్రి సమాధానం ఇస్తూ గడువును పొడిగించే ఆలోచన ఉందని యూనిట్లను పెంచడానికి పరిశీలన చేస్తున్నట్లు బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలను తిరిగి ప్రారంభించడానికి చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు



### బ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించండి

బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించడానికి రావో మండల జిల్లా కమిటీలలో బ్రాహ్మణులకు పార్టీ పరంగా పదవులు ఇవ్వాలని రాజకీయంగా బ్రాహ్మణులు ఎదిగే అవకాశం ఉంటుందని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇటుకులపాటి భాస్కరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు నీటిలో గంబూసియా చేపలు విడుదల

### సబ్ యూనిట్ అధికారి : సిద్ధయ్య



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు లో నీటి నిల్వలలో సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు చెరువులో మరియు బలపనూరు గ్రామము లోని చెరువులో దోమల నియంత్రణ కొరకు దోమ లార్వాను ఆహారంగా తీసుకునే గంబూసియా చేప పిల్లలను విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి:సిద్ధయ్య మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి:శ్రీమతి మనోరమ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని, వర్షాకాలం సీజన్ లో సహజంగానే దోమలు విజృంభిస్తుంటాయని, ఈ సీజన్ లో దోమల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా డెంగ్యూ తో పాటు విష జ్వరాలు ప్రబలుతూ ఉంటాయి. అందుకనే ప్రభుత్వ అధికారులు సిబ్బంది దోమలు నియంత్రించేందుకు వాటిని నాశనం చేసేందుకు ఈ సీజన్ లో చెరువులు చిన్నచిన్న కుంటల్లో నీటి నిల్వలు ఉండే ప్రదేశంలో గంబూసియా చేప పిల్లలను వదులుతుంటారు. ఇవి దోమల లార్వాను తిని పేరుగుతాయి. ఈ చేపలకు ఆకలి ఎక్కువ అందువల్ల కొంచెం వయసు వచ్చిన గంబూసియా చేపలు రోజుకు సుమారుగా 150 కి పైగా దోమల లార్వాలను తినగలవు, దీంతో దోమలు పెద్దగా అవ్వకముందే చనిపోతాయి ఈ గంబూసియా చేపలు తో దోమలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఆడ చేప 7 సెం.మీ. మగ చేప 4 సెం.మీ.ఉంటుంది. పిల్ల చేపలు 8 నుంచి 9 మి.మీ. వరకు ఉంటాయి. ఈ చేపలు నీటిలో వేగంగా కదులుతూ నీటిపై ఉండే జ్వరాలకు కారణమైన దోమల లార్వాను హరించి వేస్తాయి. దీని ద్వారా దోమల నియంత్రణ జరుగుతుందని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పుల్లమ్మ,సుచరిత, గంగాదేవి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని అర్బన్ నక్సల్ అని పి.యం వ్యాఖ్యానించడం గర్హనీయం

### కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి జరగలేదనడం విడ్డూరం డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్:రాహుల్ గాంధీని అర్బన్ నక్సల్ అని పి.యం.మోడీ వ్యా ఖ్యానించడం గర్హనీయమని ఆక్షేపనీయమనీ తులసీ రెడ్డి అన్నారు.దేశ సమైక్యత, సమగ్రత,సార్వ భౌమత్వం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆత్మ బలి దానం చేశారన్నారు.అటువంటి కుటుంబా నికి చెందిన రాహుల్ గాంధీనీ ప్రధాన మం త్రి పదవిని త్యాగం చేసిన త్యాగశీలి రాహుల్ గాంధీ అని అన్నారు. సౌమ్యుడు, నిరాడం బరుడు, నిజాయితీ పరుడు,మంచితనానికి మారు పేరు రాహుల్ అని అటువంటి రాహుల్ ను పట్టుకొని అర్బన్ నక్సల్ అనడం సిగ్గు చేటన్నారు.ఈ విషయం లో దేవుడు కూడా మోడీని క్షమించడనీ ఈ దేశానికి కాంగ్రెస్ ఏమీ చేయలేదు,అంతా తానే చేసానని మోడీ సొంత డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదమాన్నారు. బిజెపి పుట్టక ముందే భాక్రా నంగల్,నాగార్జున సాగర్ లాంటి భారీ సాగునీటి ప్రాజెక్టుల ను, దుర్గాపూర్, భిలాయ్, రూర్కెలా లాంటి ఉక్కు కర్మాగారాలను కాంగ్రెస్ ప్రభు త్వాలు నిర్మించాయన్నారు.దేశంలో ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వాలు స్థాపించాయన్నారు.మోడీ పాలనలో దేశం అప్పుల భారత్ అయిం దనీ ఈ 10 సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం రు140 లక్షల కోట్ల అదన పు అప్పు చేసిందనీ ప్రపంచ ఆకలి సూచికలో,సంతోష సూచికలో మానవాభివృ ద్ధి సూచికలో మన పొరుగు దేశాలకంటే అధ్వాన్న పరిస్థితిలో భారత్ వుండడం సిగ్గుచేటన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రూపాయి విలువ పతనం అయిం దన్నారు. ఆకాశం మీద ఉమ్మి వేస్తే అది తిరిగి తమ ముఖం మీదనే పడుతుంది అన్న నగ్న సత్యాన్ని బిజెపి నాయకులు గ్రహిస్తే మంచిదనీ హితవు పలికారు.

## మంత్రపుష్పం భాగవతుల కలశ ప్రదర్శన



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల మండల పరిధి లోని నామాల గుండు వద్ద సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యే క పూజలు ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనం ఇచ్చారు ఈ కార్యక్రమా ల్లో భాగంగా మంత్రపుష్పం భాగవత్తుల కలశ ప్రదర్శన చివరి రోజు భాగవత పండితుల ఆధ్వర్యంలో ఘనంగా ముగిసింది అనంతరం భాగవత పండితులకు దుష్యాలతో సత్కరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భాగవత పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోగల.గురమ్మ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని ప్రశాంతి నగర్‌కి చెందిన బోగల గురమ్మ (80 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు ఉపాధ్యాయులు మహేశ్వర్ రెడ్డి, కోడలు లక్ష్మీనరసమ్మ లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహి త అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలు నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు మట్టి పాలు కాకుండా నేత్రదానం చేయదలచిన వారు 9866727 534 లేదా 7093204537లకు సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరించి అంధత్వంతో బాధపడుతున్న అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయం గా అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కృష్ణారెడ్డి, శ్యామ్ కుమార్ రెడ్డి, బంధువు లు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# కేంద్రం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన




**మొలకలచెరువు,మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న కార్మిక రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు ఫిబ్రవరి 5న దేశ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించారు.అందులో భాగంగా బుధవారం ఏఐటీ యూసీ తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు పట్టణం,ఆర్టీసీ బస్టాండు నందు నిరసన కార్యక్రమం ఏఐటీయూసీ రైతు సంఘం కార్పెంటర్స్ ఆటో ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి తంబళ్లపల్లి నియోజకవర్గ కార్యదర్శి ఎస్.సలీం బాషా జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి అంజనప్ప  పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చాలని ప్రయత్నిస్తుందన్నారు.అందులో భాగంగానే కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేసిందన్నారు.ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.సంఘం పెట్టుకొనే హక్కు,సమ్మె చేసే హక్కు,యజమానులతో జీతభత్యాలు బేరమాడే హక్కు వంటివి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఈ లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేద్దాం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసే మానిటైజేషన్ ఆఫ్ పైప్ లైన్ రద్దు చేయాలని,కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,కనీస పెన్షన్ రూ.9 వేలకు తక్కువ లేకుండా చెల్లించాలని,ఆటో హమాలీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు,చేసిన భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిం చాలని,కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తంబళ్లపల్లి  నియోజకవర్గం నాయకులు ఏ.మహబూబ్ బాషా,నారాయణ స్వామి ఆటో యూనియన్ నాయకులు రాము,ఆదినారాయణ,నవీన్,రైతుసంఘంనాయకులు మల్లికార్జున, శంకరమ్మ, శివన్న, కనకమ్మ, ఎల్లప్ప, వెంకటరమణ,సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్ పదవికి ఆహ్వానం

**రాజంపేట,మేజర్న్యూస్ :** అదనపు జిల్లా న్యాయమూర్తి రాజంపేట దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. మీరు ఈ పాత్రపై ఆసక్తి కలిగి ఉంటే, మరిన్ని వివరాల కోసం మీరు రికార్డ్ అసిస్టెంట్ పి. విజయ్ కుమార్ను సంప్రదించవచ్చు.దరఖాస్తు చేసుకోవడానికి, మీరు కొన్ని అర్హత ప్రమాణాలను కలిగి ఉండాలి, ఇందులో వయో పరిమితులు, విద్యా అర్హతలు ఇతర అవసరాలు ఉండవచ్చు. అయితే, అర్హత ప్రమాణాలు దరఖాస్తు ప్రక్రియ యొక్క నిర్దిష్ట వివరాలు ఇచ్చిన సమాచారంలో పేర్కొనబడలేదు.ఇలాంటి పారా లీగల్ వాలంటీర్ నియామక నోటిఫికేషన్ల కోసం, అర్హత ప్రమాణాలు మరియు దరఖాస్తు ప్రక్రియలో సాధారణంగా ఆఫ్లైన్ దరఖాస్తు ఫారమ్ను సమర్పించడం, తదుపరి కమ్యూనికేషన్ కోసం మీ సంప్రదింపు నంబర్ను పేర్కొనడం మరియు నిర్దిష్ట వయో పరిమితులు మరియు విద్యా అర్హతలను చేరుకోవడం ఉంటాయి.మీకు ఈ పాత్రపై ఆసక్తి ఉంటే, ఈ నియామక నోటిఫికేషన్ కోసం నిర్దిష్ట అర్హత ప్రమాణాలు మరియు దరఖాస్తు ప్రక్రియ గురించి విచారించడానికి రికార్డ్ అసిస్టెంట్ పి. విజయ్ కుమార్ను సంప్రదించాలని సిఫార్సు చేసారు.

## 9న కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**రైల్వేకోడూరు (రూరల్) మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట ఎస్వి వి డి కళాశాల నందు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ముక్కా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎస్వీ అరవిందో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరు కంటి చికిత్సలో చూపులేని వారికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇందులో ఉచిత మందులతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేస్తున్నామని అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో కంటి జబ్బులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాల్గొన్న వారికి ఉచిత భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు.